# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

శుక్రవారం 17, మార్చి 2023

8 పేజీలు

## వైద్య కళాశాల భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి



2 లో..

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

**ఆసిఫాబాద్,ప్రభాతవార్త :** ప్రజలకు వైద్య సేవలను మరింత వేగవంతం చేసేందుకు వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంచే విధంగా ప్రభుత్వం చేపట్టిన వైద్య కళాశాల ఏర్పాటులో భాగంగా జిల్లాలో చేపట్టిన వైద్య కళాశాల నిర్మాణం పనులను జూన్ మాసంతం లోగా పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులు చర్యలుచేపట్టారు



... ఆయుష్మాన్ భారత్ కార్డుతో రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యం

... తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరు అర్హులే

... సీఎస్‌సి సెంటర్‌లో నమోదు

... ఈనెల 31 తేది వరకు గడువు

**దహెగాం,ప్రభాతవార్త :** ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య శ్రీ కింద తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరికి రూ. 5లక్షల వరకు కొర్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్య సేవలు పొందే అవకాశం ఉంది. గతంలో ఆరోగ్య శ్రీ కింద రూ. 2 లక్షల వరకు అవకాశం ఉండేది.

## ఆయుష్మాన్ భారత్ అందరికి ఆరోగ్య భీమా

వివరాలు 2 లో..

ప్రజలు రేషన్ కార్డును ఆయుష్మాన్ భారత్ పథకానికి అనుసంధానం చేసుకోవడంతో లబ్దిపొందడానికి ఆస్కారం కలగనుంది. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో కేంద్రం ప్రవేశపెట్టిన ఈ పథకంపై గ్రామీణుల్లో అవగాహన కరువైంది. ఈ కేవైసి ప్రక్రియ మందకొడిగా సాగుతోంది. ప్రతీ గ్రామంలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి అవగాహ కల్పించాలి. కొత్త రేషన్ కార్డు నంబర్‌తో ఆయుష్మాన్ భారత్‌కు అనుసంధానం చేస్తారు.

ఈ కేవైసికి ఈనెల 32 వరకు గడువు విధించారు.

**ఎక్కడైనా సేవలు...**

ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య శ్రీ కార్డుతో దేశంలో ఏ ప్రాంతంలోనైనా ఉచిత వైద్య సేవలు పొందవచ్చు. కుటుంబంబలో ప్రతీ ఒక్కరికి వేరువేరుగా ప్రత్యేక కార్డులు అందజేస్తారు. ప్రధానంగా గుండె, కాలేయం,మోకాలి చిప్ప మార్పిడి, కిడ్నీ చాలా వరకు వ్యాధులకు శస్త్ర చికత్సలు చేయించుకోవచ్చు.



2 లో..

## ఇద్దరు సూడో నక్సల్స్ అరెస్టు





రెండు ఎయిర్ గన్స్, ఒక మోటార్ సైకిల్, ఒక ఫోన్ స్వాధీనం...

-నక్సలైట్ పేరు చెప్పుకొని, ఎయిర్ గన్స్‌తో బెదిరించి డబ్బులు వసూలు

-నిందితుల వివరాలు వెల్లడించిన రామగుండం పోటీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి

## నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం



- రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి

2 లో..

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

నేర నియంత్రణ, భద్రతలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి అన్నారు. గురువారం మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కమ్యూనిటి పోలీసింగ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సెక్టార్-1 ప్రాంతంలో రూ.2,65,000-విలువైన 30 సిసి టివి కెమెరాలను మంచిర్యాల డీసీపీ సుదీర్ రాంనాథ్ కేకన్, ఏసీపీ తిరుపతి రెడ్డితో కలిసి ప్రారంభించారు.



## గొంతు కోసుకొని ట్రాన్స్ జెండర్స్ ఆత్మహత్యాయత్నం..?

-అంజలి మృతి, చికిత్స పొందుతున్న మహేశ్వరి

2 లో..

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. గొంతు కోసుకుని ట్రాన్స్ జెండర్స్ ఆత్మహత్యాయత్నం చేసుకోగా ఇద్దరిలో అంజలి అనే అమ్మాయి మృతి చెందగా మరో ట్రాన్స్ జెండర్ మహేశ్వరి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. జిల్లాలోని మందమర్రి మండలం మామిడిగట్టు గ్రామానికి చెందిన అంజలి, నెన్నెల మండలం మన్నెగూడకు చెందిన మహేశ్వరిలు మామిడి గట్టు అటవీ ప్రాంతంలో బుధవారం అర్ధరాత్రి జరిగిన ఈ సంఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది.

## ఆయిల్‌ఫామ్ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి



2 లో..

- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**

ఆయిల్‌ఫామ్ పంటలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం రోజు జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో ఆయిల్‌ఫామ్ కంపెనీ మేనేజర్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి మాసాంతం వరకు నాలుగు వేల ఎకరాలలో లక్ష్యాన్ని చేరుకోవాలని, అలాగే జూన్, జూలై మాసంనకు సంబంధించి ముందుగానే యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని, కొత్తగా ఎంతమంది రైతులకు అవగాహన కల్పించి పంటసాగు చేసేవిధంగా చర్యలు చేపట్టారని, మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు.

# ఇద్దరు సూడో నక్సల్స్ అరెస్టు

**మొదటిపేజి తరువాయి :** సులువుగా డబ్బులు సాధించాలనే దరాలోచనతో అమాయకులని నక్సలైట్‌ల పేరుతో ఫోన్‌లో బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన మేడి వెంకటేష్, హాజీపూర్ మండలం, పెద్దంపేటకు చెందిన ఆరెందుల రాజేష్ అనే ఇద్దరు సూడో నక్సల్స్‌లను అరెస్ట్ చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి తెలిపారు. గురువారం మంచిర్యాల జోన్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ కొంత కాలంగా మేడి వెంకటేష్, ఆరెందుల రాజేష్‌లు ఇద్దరు కలిసి రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్నారు. ఈ మధ్య రియల్ ఎస్టేట్ సరిగా లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో వెంకటేష్, రాజేష్‌లు సులువుగా డబ్బులు సంపాదించాలని తలచి అమాయకులను నక్సలైట్‌ల పేరుతో ఫోన్‌లో బెదిరించి డబ్బులు వసూలు చేయడం ప్రారంభించారు. ముందుగా హైదరాబాద్ నుండి రెండు ఎయిర్ గన్స్ కొనుగోలు చేసి, నక్సలైట్ పేరుతో మాట్లాడానికి గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుండి ఫోన్, సిమ్ కొనుగోలు చేసారు. తరువాత నస్పూర్‌లో కాంతయ్య ఇంటి వద్ద రెక్కి చేసి, గత నెల ఫిబ్రవరి 21నాడు రాత్రి సమయంలో రాజేష్ చెప్పిన పథకం ప్రకారం వెంకటేష్ తన పల్సర్ బండి మీద రెండు ఎయిర్ గన్స్‌ని సంచిలో పెట్టుకొని వచ్చి అర్ధరాత్రి సమయంలో కాంతయ్య ఇంటి ఆవరణలో పడవేసి తిరిగి తన ఇంటికి వెళ్లిపోయాడు. మరుసటి రోజు తెల్లవారు జామున రాజేష్, వెంకటేష్‌లు కలిసి కాంతయ్య, అతని కొడుకు నాగరాజులకి ఫోన్ చేసి తిర్యాణి అడవుల నుండి నక్సలైట్‌లము మాట్లాడుతూన్నము మీ ఇంటి ముందు తుపాకులు పెట్టాం, మీరు 40 లక్షలు ఇవ్వకపోతే మీ కుటుంబ సభ్యులను అందరిని చంపుతాం అని బెదిరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసే నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ క్రమంలో మంచిర్యాల జోన్ సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై రవి కుమార్ తన సిబ్బందితో కలిసి సిసిసి నస్పూర్‌లోని తోళ్లవాగు సమీపంలో వాహన తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో పోలీస్ వారిని గమనించి ఈ ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో ద్విచక్రవాహనంపై పారిపోయేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు నిందితులను పట్టుకొని క్షుణ్ణంగా విచారించగా నక్సలైట్ పేరు చెప్పుకొని, ఎయిర్ గన్స్‌తో బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న విషయం బయటకు వచ్చింది. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు సిపి పేర్కొన్నారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న బి. సంజీవ్, సీఐ మంచిర్యాల(రూరల) ఎం. రవికుమార్, ఎస్సై ఆఫ్ పోలీస్, సీసీసీ నస్పూర్ శ్రీఎండి.సలీం, బి.దేవెందర్, శ్రీధర్ పిసి, ఇర్షాద్ పీసీలను సీపీ రివార్డు అందజేసి అభినందించారు.

## నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**మొదటిపేజి తరువాయి :** ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఉండడం వల్ల నేరం చేయడానికి నేరస్తులు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తారని తెలిపారు. ఎక్కడ నేరం చేసిన సిసి కెమెరాల ద్వారా నేరస్తులను గుర్తుపట్టవచ్చని అన్నారు. ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు, సహయసకారాలతో నేను సైతం, కమ్యూనిటి పోలీసింగ్ ద్వారా ప్రజలు దాతల సాహయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల రక్షణ భద్రత గురించి పోలీసులు ఎల్లవేళలా పనిచేయడం జరుగుతుందన్నారు. ఉపయోగపడతాయన్నారు. నిందితులు ఏదైనా నేరం చేసినప్పుడు సీసీ కెమెరాల ఫుటేజ్ వల్ల కోర్టులో నిందితులకు తప్పకుండా శిక్ష పడుతుందని తెలిపారు. సున్నితమైన ప్రాంతాల్లో నిఘా సిసి కెమెరాలు ఎంతో కీలక పాత్ర వహిస్తాయని సీసీ కెమెరాలు 24 గంటలు 365 రోజులు నిర్విరామంగా నిరంతరాయంగా సీసీ కెమెరాలు పనిచేస్తాయని తెలిపారు. సీసీ కెమెరాల వల్ల నేరాలు జరుగకుండా నియంత్రించవచ్చని అంతేకాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండడానికి కుడా ఉపకరిస్తాయన్నారు. ప్రజలు, పోలీపుల సమస్వయంతో నేరాలు నియంత్రణ సాధ్యపడుతుందని సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ తిరుపతి రెడ్డి, మంచిర్యాల పట్టణ ఇన్స్‌పెక్టర్ రాజు, మంచిర్యాల రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సంజీవ్, లక్షెట్టిపేట సిఐ కృష్ణ రెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నరేష్ కుమార్ పాల్గొన్నారు.

## వైద్య కళాశాల భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

**మొదటిపేజి తరువాయి :** వైద్య కళాశాల భవన పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 32 కోట్ల రూపాయలతో చేపట్టిన వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు కృషిచేయాలని తెలిపారు. జాతీయ మెడికల్ కౌన్సిల్ అనుమతి మేరకు ఈ విద్యా సంవత్సరం నుండి ప్రథమ సంవత్సరం తరగతులు ప్రారంభించే విధంగా ఇంజనీరింగ్ శాఖఅ ధికారులు 2 షిప్టుల ద్వారా పనులు వేగవంతం చేయాలని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా ప్రభుత్వ అసుపత్రిని సందర్శించి ఆసుప్రతికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు స్నేహభావంతో మెలగాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య మౌళిక సదుపాయాల సంస్థ ఇంజనీరింగ్ అధికారులు ఆర్.నరసింహారావు, అజయ్య, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు స్వామి, గుత్తేదారు, సంబంధితశాఖల అధికారులతో పాటు తదిరులు పాల్గొన్నారు.

## గొంతు కోసుకోని ట్రాన్స్ జెండర్స్ ఆత్మహత్యాయత్నం..?

**మొదటిపేజి తరువాయి :** స్థానికులు తెలిపాన వివరాల ప్రకారం ఈ ఇద్దరు ట్రాన్స్ జెండర్‌లుమంచిర్యాల జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో ఒకే రూంలో అద్దెకు ఉంటూ ఒక ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో వారిరువురు ప్రేమించుకున్నారు. వివాహం కూడా చేసుకోవాలని అనుకున్నారు. కాగా వారిద్దరికి ఓ యువకుడితో ఏర్పడిన పరిచయం ఇద్దరి మధ్య మనస్పర్ధలకు దారి తీసినట్లుగా తెలుస్తుంది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి మామిడి గట్టు అటవీ ప్రంతంలో గొంతులు తెగి ప్రాణాప్రాయ స్థితిలో ఉన్న ఇద్దరిని వారి స్నేహితులు మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అంజలి మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధరించారు. మహేశ్వరి చికిత్స పొందుతుంది. అక్కడికి వీరు ఎందుకు వెళ్లారు, ఎవరైనా తీసుకెళ్లి దాడి చేశారా, మనస్పర్ధలతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారా అనే కోణంలో పోలీసుల విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం. ఐతే అంజలి కుటుంబ సభ్యులు మాత్రం అంజలిని గొంతుకోసి హత్య చేశారని ఆరోపణ చేశారు. ఈ క్రమంలో అంజలి మృతిని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు పలు కోణాల్లో విచారణ చేపట్టారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*దండేపల్లి, ప్రభాతవార్త*



దండేపల్లి మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన గుడికందుల అనిల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా నిరుపేద కుటుంబం కావడంతో అదే గ్రామానికి చెందిన యువ నాయుడు గాలిపెల్లి శేఖర్(వైన్స్) మృతిని తల్లి రాజవ్వకు రూ.3వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముంజపల్లి సత్తయ్య, కుదురుపాక గంగన్న పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి

**మొదటిపేజి తరువాయి :** ప్రస్తుతం ఆయిల్‌ఫామ్ పంటల సాగు అధిక లాభాలను ఇస్తుందని, దీనిపై శ్రద్ధ వహించి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. జిల్లాలో 8420 ఎకరాల లక్ష్యం కాగా ఇప్పటి వరకు 3530 ఎకరాలలో సాగుపూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఆయిల్‌పామ్ పంటలు రైతులు సాగుచేస్తే అనేక సౌకర్యాలు, సబ్సీడీలు కల్పిస్తు ప్రోత్సహిస్తుందన్నారు. అడవిపందుల బెడద లేకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో హార్టికల్చర్ అధికారి శ్యామ్‌నాయక్, డిసీవోలు, ఏరియా మేనేజర్‌లు, క్లస్టర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జనచైతన్య యాత్ర పోస్టర్లు విడుదల

*నడిగూడెం, మార్చి 16 ప్రభాతవార్త*

నేటి నుండి ఈ నెల 29 వరకు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రమైన నడిగూడెంలో గురువారం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బిజెపి మతోన్మాదం, కార్పోరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయాన్ని కాపాడుకునేందుకు గాను నేడు హన్మకొండలో ప్రారంభమయ్యే జనచైతన య యాత్రకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొరట్ల శ్రీనివాస్, బీరవెల్లి సుధాకర్‌రెడ్డి, మల్లెల వెంకన్న, అనంతుల కృష్ణయ్య, లతీఫ్‌బాబు, వెంకటనారాయణ, గంగాచారి, ప్రసాద్, లచ్చయ్య, జనార్ధన్, వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆష్ట గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

*ముధోల్, ప్రభాతవార్త :*



ముధోల్ మండలంలోని ఆష్ట గ్రామంలో గురువారం రోజున జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా మంజూరైన రూ.10 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ సుకన్య రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు సునీత పోశెట్టి, ఉప సర్పంచ్ సంధ్యారాణి, సునీల్, పంచాయతీ కార్యదర్శి పోతన్న, మాజీ సర్పంచ్ అశోక్, రావుల పోశెట్టి, మాజీ ఎంపిటిసిలు సాయిరెడ్డి, బీఆర్ఎస్ యువనాయకుడు రావుల శ్రీనివాస్, నాయకులు అనీల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్.. అందరికి ఆరోగ్య భీమా

**మొదటిపేజి తరువాయి :** ప్రతీ ఒక్కరు కార్డు పొందేందుకు అర్హులు ఈ నెల 31 వరకు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉంది. రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా నమోదు చేయించుకోవచ్చు.

**15 రోజులు గడువు...**

ఈనెల 31 వరకు ఇంకా 15 రోజులు గడువు ఉంది. స్వచ్ఛందంగా వివరాలు సమర్పించడానికి ప్రజలకు ముందుకు రావడం లేదు. ఆయుష్మాన్ భారత్ కార్డుపై ప్రగామాల్లో అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయాలి.

## ఉద్యోగుల రక్షణ సూత్రాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**-ఆర్కే 5,6 గ్రూప్ ఏజెంట్ ఏవి.రెడ్డి,**
**ఆర్కే 5 గని మేనేజర్ అబ్దుల్ ఖదీర్**
**-ఆర్కే 5 గని పై పట్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ సమావేశం**

*నస్పూర్, ప్రభాతవార్త*

ఉద్యోగులు రక్షణ సూత్రాల పట్ల విధిగా అవగాహన కలిగి ఉండాలని ఆర్కే5,6 గ్రూప్ ఏజెంట్ ఏవి రెడ్డి ఆర్కే 5 గని మేనేజర్ అబ్దుల్ ఖదీర్ అన్నారు. గురువారం ఆర్కే 5 గని పై పిట్ సేఫ్టీ కమిటీ, సూఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కే5,6 గ్రూప్ ఏజెంట్ ఏవి రెడ్డి, ఆర్కే 5 గని మేనేజర్ అబ్దుల్ ఖధీర్‌లు మాట్లాడుతూ గనిలో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధనకు తీసుకుంటున్న చర్యలను విశ్లేషించారు. సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్‌లో సూచించిన ప్రమాదాలు, ప్రమాదాలు జరిగే అవకాశాలు, వాటి నివారణ చర్యల పట్ల వివిధ కేటగిరిల ఉద్యోగులు ఎంత మేరకు అగాహన కలిగి ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాల నివారణకు సూచనలు పని ప్రదేశాల్లో కావాల్సిన ఏర్పాట్ల వివరాలు సేకరించారు. బొగ్గు వెలికితీసే క్రమంలో ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అమలు చేయాల్సిన సేఫ్టి మెనేజ్‌మెంట్ ప్లాన్ ప్రాధాన్యత వివరించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి సాధనలో ఆర్కే5 ఉద్యోగులు సింగరేణిలో మంచి గుర్తింపు పొందారని, ఇదే స్పూర్తి కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రక్షణ అధికారి శివయ్య, సంక్షేమ అధికారి రణదీప్, అసిస్టెంట్ మేనేజర్‌లు రాందాస్, రాంచందర్, గ్రూప్ ఇంజనీర్ సందీప్, ఫిట్ కమిటీ సభ్యులు, సూపర్‌వైజర్లు, మైనింగ్ స్టాఫ్, ఫిట్ సెక్రటరిలు మహేందర్ రెడ్డి, సత్యనారాయణలు పాల్గొన్నారు.



నిర్మల్ వార్త

# తల్లికోసం తీర్థయాత్ర

**- తండ్రి ఇచ్చిన స్కూటర్‌పై దేశమంతా పర్యటన**
**- ఇప్పటికి 65 వేల కిలోమీటర్ల ప్రయాణం పూర్తి**
**- నవమాసాలు మోసి కనిపెంచిన అమ్మరుణం తీసుకోవాలనకున్న తనయుడు**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

ఎప్పుడూ ఇంటి పట్టున ఉంటూ బయటి ప్రపంచమే తెలియని ఆ తల్లికి పేరుగాంచిన పుణ్యక్షేత్రాలనఉ చూపించాలని కంకణం కట్టుకుని స్కూటర్‌పై బయలుదేరారు. ఇప్పటికి 65025 కిలోమీటర్ల దూరం ప్రయాణించారు. బుధవారం రోజున బాసర సరస్వతి దేవాలయ దర్శనం చేసుకున్నారు. కర్ణాటకలోని మైసూర్‌కు చెందిన 44 ఏళ్ల కృష్ణకు మార్ బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుండేవారు. మాతృమూర్తి పేరు చూడ రత్నమ్మ వయస్సు 73 ఏళ్లు. ఆరేళ్ల క్రితం తండ్రి దక్షిణామూర్తి మరణించారు. అప్పటి వరకు కుటుంబమే లోకంగా బతికిన తల్లి ఒంటరి అయింది. ఎప్పుడూ దిగులుగా ఉండేది. దీంతో అమ్మ ఒంటరితనాన్ని కొంతైనా దూరం చేయాలని భావించిన కృష్ణకుమార్ ఆమెకు దేశంలోని ప్రముఖ దేవాలయాన్ని చూపించాలని నిర్ణయించారు. చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేశారు. మాతృసేవ సంకల్ప యాత్ర పేరిట కృష్ణకుమార్ 2018 జనవరి 16న మైసూర్‌లోని చాముండేశ్వరి మాత ఆలయం నుంచి యాత్ర ప్రారంభించారు. తండ్రి ఇచ్చిన స్కూటర్‌పై తీర్థయాత్రను ప్రారంభించారు. ఇప్పటి వరకు దేశంలోని కన్యాకుమారి, మధురై, రామేశ్వరం, తిరుపతి, కాశ్మీర్‌వంటి క్షేత్రాలతో పాటు నేపాల్, మయన్మార్, భూటన్‌లలోని ఆలయాలను కూడా దర్శించారు. స్కూటర్‌పై తల్లికుమారులు రత్నమ్మ కృష్ణకుమార్ దైవదర్శనంతో పాటు ఆయా ప్రాంతాల సంస్కృతి, విశిష్టతలనఉ తల్లికి వివరిస్తూ ముందుకు సాగారు. తల్లితండ్రులు భౌతికంగా దూరమైన తర్వాత ఫోటోలకు పూలదండ వేసి మొక్కడం కంటే వారు జీవించి ఉన్నప్పుడే సేవ చేసి తృప్తి పొందాలని ఆయన



అభిప్రాయపడ్డారు. రోజుకు ఒక్కగంటయినా అమ్మానాన్నతో గడపాలని యువతకు సూచించారు. నాన్న ఇచ్చిన స్కూటర్‌పై ప్రయాణిస్తుంటే అమ్మ, నాన్న కూడా తమవెంట ఉన్నారనే అనిపిస్తోందని తెలిపారు. కృష్ణకుమార్ అవివాహితుడు.

## విద్యుత్ వినియోగదారుల సమస్య పరిష్కార వేదిక

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోనఇ విద్యుత్ వినియోగదారుల సమస్య పరిష్కారణ వేదిక గురువారం రోజున సబ్‌స్టేషన్ వద్ద నిర్వహించారు. విద్యుత్ వినియోగదారులూ ఏ సమస్యలు ఉన్నాగాని ఫిర్యాదుచేస్తే తక్షణమే పరిష్కారమార్గం చూపుతామని సిజిఆర్ఎఫ్ చైర్మెన్ ఈశ్వరయ్య తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి లోపం ఉన్న , ఫోరముకు తెలియజేయవచ్చని, సర్వీస్ కలెక్షన్ నెంబర్, మీ పూర్తి చిరునామాతో ఫోస్ట్‌ద్వారా గాని, ఈమేయిల్ ద్వారా గాని, వాట్సప్ నంబర్ 8333923841, ఆఫీసకు పంపాలని , అడ్వకేట్ ను కూడా పెట్టవల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెంబర్ టెక్నికల్ అశోక్, మెంబర్ ఫైనాన్షియల్ కిషన్, ఫోర్ట్ మెంబర్, భూమారెడ్డి, ఏఈ సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



రాష్ట్రంలో లీకేజీల ప్రభుత్వం నడుస్తుందని బీజేవైఎం నాయకులు మండిపడ్డారు. టిఎస్‌పిఎస్‌సీ కార్యాలయాన్ని ముట్టడించిన బీజేవైఎం నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రస్తారోకో నిర్వహించి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ అరెస్ట్‌చేసిన తమ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## బాసరలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు

*బాసర, ప్రభాతవార్త :*



బాసర మండల కేంద్రంలో గురువారం ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్ బలగాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్ నుంచి ప్రధానవీధులగుండా వందమంది ఆర్ఏఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ వినోద్‌రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతలను పెంపొందించడానికి ఆర్ఏఎఫ్ కవాతు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇందులో ఎస్సై మహేష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భాషోపాధ్యాయులతో జిల్లా విద్యాధికారి సమీక్ష

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



విద్యార్థులు అన్ని పేపర్లలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని జిల్లా విద్యాధికారి రవీంధర్‌రెడ్డి అన్నారు. నిర్మల్ పట్టణంలోనఇ సేయింట్ థామస్ పాఠశాలలో భాషోపాధ్యాయులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటుచేశారు. పదవ తరగతి ప్రీ ఫైనల్ 2 తెలుగు భాష పరీక్షలు ముగియడంతో జరిగిన మూల్యాంకనం మార్కుల జాబితాను అడిగి తెలుసుకున్నారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.

## బాబాసాహెబ్ విగ్రహానికి నవదంపతుల కృతజ్ఞతా నివాళులు

*పెంబి, ప్రభాతవార్త :*



వివాహ బంధంతో ఒక్కటైన నవదంపతులు కళ్యాణం అనంతరం మండల కేంద్రంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కృతజ్ఞతా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ దృశ్యం చూపరులను ఎంతో ఆకట్టుకుంది. మండల కేంద్రానికి చెందిన మలెల్పుఎల్లి స్వామి పెద్ద కుమారుడు శైలేంధర్ తన వివాహం అనంతరం పెళ్లి వస్త్రాలతో వచ్చి నవభారత నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి కృతజ్ఞతా నివాళులు అరఇ్పంచు స్థానిక అంబేద్కర్ వాదులలో ఆనందాన్ని నింపింది.

## మచ్కల్ గ్రామపంచాయతీని సందర్శించిన డిఎల్పీఓ

*ముధోల్, ప్రభాతవార్త :*



ముధోల్ మండలంలోని మచ్కల్ గ్రామపంచాయతీని గురువారం డీఎల్పీవో శివకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధి నర్సరీ, బృహత్‌పల్లె ప్రకృతి వనం, సెగ్రిగేషన్ పనులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. నర్సరీ, పల్లె ప్రకృతి వనాల్లో ప్రతీరోజు గడ్డిని తొలగించాలని, వేసవికాలం దృష్ట్యా ఉదయం, సాయంత్రం మొక్కకు నీరుపోయాలని ఆదేశించారు. గ్రామంలో పారిశుద్య పనులపై దృష్టిసారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశ్విని మైసాజీ, ఎంపిఓ అమీర్‌ఖాన్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*దండేపల్లి, ప్రభాతవార్త*

దండేపల్లి మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన గుడికందుల అనిల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా నిరుపేద కుటుంబం కావడంతో అదే గ్రామానికి చెందిన యువ నాయుడు గాలిపెల్లి శేఖర్(వైన్స్) మృతిని తల్లి రాజవ్వకు రూ.3వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముంజపల్లి సత్తయ్య, కుదురుపాక గంగన్న పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల కృషి ఎనలేనిది

*కోదాడ రూరల్, మార్చి 16 ప్రభాతవార్త*

మండల పరిధిలోని భీక్యాతండా గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో ఎంపిపి చింతా కవితారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు దిశానిర్దేశం చేసి మార్గదర్శకులుగా నిలిచేది ఉపాధ్యాయులేనన్నారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ప్రాథమిక పాఠశాలలే పునాధులని, క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుల అవిరళ కృషితో భీక్యాతండా పాఠశాలు 50 వసంతాలు పూర్తి చేసుకోవడంతో పాటు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజల సహకారంతో పిఎంశ్రీ పథకం ఎంపిక కావడం అభినందనీయమన్నారు.

# బెల్లంపల్లిలో వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**




బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రోజున వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. కళాశాల కన్స్యూమర్ క్లబ్ కన్వీనర్ మేడ తిరుపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల డిగ్రీ విద్యార్థిని విద్యార్థులకు వినియోగదారుల హక్కుల గురించి వివరించారు. వస్తువుల కొనుగోలులో జాగ్రత్త విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు ఎవరైనా సరే వస్తువులు కొనుగోలు విషయంలో జాగ్రత్తాలు వహించాలని ప్రిన్సిపాల్ ఎం.గోపాల్ సూచిం చారు. ప్రశాంత వాతావరణంలో నాణ్యమైన వస్తువుల కొనుగోలు ద్వారా మోసపోకుండా ఉండే అవకాశం ఉందని తెలిపారు. అవగాహన కలిగి ఉండాలి. విద్యార్థులు వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. ప్రతి వినియోగదారునికి కొన్ని హక్కులు ఉంటాయని, వాటి గురించి క్షుణ్ణంగా తెలుసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మోసాలుంటాయి.. జాగ్రత్త పెద్ద పెద్ద షోరూంలో సైతం వస్తువుల అమ్మకంలో మోసాలు చేస్తున్నారని ఈ విషయంలో విద్యార్థిని విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ పి.శ్రీలత తెలిపారు. చిల్లర తీసుకు వెళ్లడం ద్వారా డబ్బు నష్టపోకుండా ఉండవచ్చని పేర్కొన్నారు. ఇంకా పలువురు వక్తలు వినియోగదారుల హక్కుల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.గోపాల్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ పి.శ్రీలత, కన్స్యూమర్ క్లబ్ కన్వీనర్ మేడ తిరుపతి, అధ్యాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, పి.రవి, ఏ.సరిత, ఇతర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**దండేపల్లి, ప్రభాతవార్త**



కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ పథకం పేద ప్రజలకు వరమని మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. గురువారం మండలానికి చెందిన 132 మంది లబ్దిదారులకు 132,15,312 విలువ గల లక్షల కళ్యాణ లక్ష్మీ చెక్కులను తాహాసిల్దార్ కార్యాలయ ఆవరణలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపిల్ల పెళ్లి ఆ కుటుంబానికి భారం కాకుడదన్న ఉద్దేశ్యంతోనే సిఎం కేసిఆర్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు లండగా నిలుస్తుందన్నారు. అలాగే కాన్పు సమయంలో అంగన్ వాడిల ద్వారా పాలు, గుడ్లు, మంచి భోజనాన్ని, గర్భిణీ స్త్రీలకు పోషకాహార రూపంలో అంజేస్తున్నామని ప్రసవ సమయంలో ప్రభుత్వాసుపత్రికి వస్తె పన్నెండు వేల రూపాయలు, కేసిఆర్ కిట్ అందజేస్తున్నా మన్నారు. ఈ పథకం తెలంగాణ ప్రభుత్వం ద్వారా నేరుగా లబ్దిదారులకు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పసర్తి అనిల్, తాహాసిల్దార్ హనుమంతరావు, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ మోటపలుకుల గురువయ్య, నెల్కి వెంకటాపూర్, గూడెం సహకార సంఘం అధ్యక్షులు కాసనగొట్టు లింగన్న, బెదుద సురేష్, మాజీ ఎంపిపి బండారి మల్లేష్, మాజీ వైస్ ఎంపిపి ఆకుల రాజేందర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మన ఊరు-మన బడి కార్యక్రమం ప్రారంభం

**లక్షెట్టి పేట రూరల్, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా మంచిర్యాలలోని జిల్లా లక్షెట్టిపేట మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల చందారం గ్రామంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, ట్రైనీ కలెక్టర్ గౌతమి ప్రారంభించారు. గురువారం ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ సర్కారు బడులలో సకల వసతులతో పాఠశాలలోని మౌళిక వసతులు కౌంపౌండ్ వాల్, టాయిలెట్స్ త్రాగునీరు పంప్స్, విద్యుత్, గ్రీన్ బ్లాక్ బోర్డ్సు, విద్యార్థులకు 2జతల దుస్తులు, సుమారు 25లక్షల రూపాయాలతో చందారం పాఠశాలలకు వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి ముత్తె సత్తన్న, ఎంపీపీ అన్నం మంగ-చిన్న, సర్పంచ్ బానవత్ జయంత్, ఎంఈఓ కాసుల రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరినాథ్, ఎంపీడీఓ, ఎంపీఓ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాలువలపై అక్రమ నిర్మాణాలు పట్టించుకోని సింగరేణి అధికారులు

**మందమర్రి, ప్రభాతవార్త**





మందమర్రి పట్టణంలోని ప్రాణహిత కాలనీ అంటే ఒకప్పుడు సుందరమైన కాలనీగా పరిశుభ్రత గల కాలనీగా మందమర్రి పట్టణంలో పేరుగాంచింది. అలాంటి కాలనీ ఇప్పుడు అపరిశుభ్రతతో అనేక ఇబ్బందులను ఎదుర్కోంటుంది. ముఖ్యంగా చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడం. మురుగు నీరు ప్రవహించేందుకు ఏర్పాటు చేసిన కాలువలపైన కొంత మంది నిర్మాణాలు చేపట్టడం ద్వారా కాలువలో ప్రవహించే మురుగు నీరు ఒకే చోట నిల్వ ఉండటం ద్వారా విపరీతమైన దోమలు వృద్ధి చెంది అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయని నీరు నిల్వ ఉండడం ద్వారా పందులు సంచారం ఎక్కువైందని వీటి వలన అనారోగ్యా సమస్యలు వస్తున్నాయని, కొంచెం వర్షం పడిందంటే మరో ముఖ్య విషయం ఏమిటింటే ఈ మురికి కాలువల క్రింతనే మంచినీటి పైప్ లీకైతే మంచినీటి తోటే మురికి నీళ్ల కూడా కలిసి వస్తాయో అని కార్మికులు ఆందోళన చెందుతున్నారు. కాబట్టి కాలువల పైన ఉన్న అక్రమ నిర్మాణం తొలగించి మురికి నీటిని ప్రవహించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కార్మికులు అంటున్నారు.

మంచిర్యాల వార్త

## ఆనందరావు సేవలు వెలకట్టలేనివి

**నస్పూర్, ప్రభాతవార్త**



జనర్ మేనేజర్ (పర్సనల్)గా విధులు న్విర్తించి, ఇటీవల పదవీ విరమణ పొందిన ఆనందరావు సింగరేణి సంస్థకు అందించిన సేవలు వెలకట్టలేనివని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి. సంజీవ రెడ్డి అన్నారు. గురువారం నస్పూర్ పట్టణంలోని సింగరేణి అతిథి గృహంలో ఆనందరావును శ్రీరాంపూర్ జియం, ఏరియా పర్సనల్ విభాగం అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జియం బి. సంజీవ రెడ్డి మాట్లాడుతూ ఆనందరావు పదవీ విరమణ అనంతరం తన శేష జీవితం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, డిజిఎం(పర్సనల్) అరవిందరావు, పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులు రాజేశ్వర రావు, దేవేందర్ రెడ్డి, రాజేష్, ప్రకాష్, వివిధ గనుల సంక్షేమాధికారులు, జియం కార్యాలయ పిట్ కార్యదర్శి పివి రావు, పర్సనల్ విభాగం అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విగ్రహ ప్రతిష్టాపనమహోత్సవం

**నస్పూర్, ప్రభాతవార్త**



నస్పూర్ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం లక్ష్మీ గణపతి, శివ మార్కెండేయ, దుర్గామాత, సంతాన నాగేంద్ర స్వామి, నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అచలపూర్ వేద పండితులు దుద్దిల్ల మనోహర్ శర్మ వారి శిష్య బృందంచే ప్రారంభమయ్యింది. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా గణపతి పూజ, జలాదివాస మహోత్సవం, హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, టిబిజికెఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు కెతిరెడ్డి సురేందర్ రెడ్డి, టిబిజికెఎస్ నాయకుడు వెంగల కుమారస్వామి,మున్సిపల్ కౌన్సిలర్లు వంగ తిరుపతి, మర్రి రాజమౌళి, పద్మశాలి సంక్షేమ సంఘం, దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ అవగాహన సదస్సు

**నస్పూర్, ప్రభాతవార్త**



శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ3,3ఏగనిపై గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కిడ్నీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి నెల రెండో గురువారాన్ని ప్రపంచ కిడ్నీ సంబంధిత ఆరోగ్య సూత్రాలు, కిడ్నీల పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఉద్యోగులకు తెలియజేశారు. కిడ్నీ సమస్యలు ఉన్నవారు డాక్టర్ల సూచన మేరకు తరచుగా రక్తపోటును తనిఖీ చేసుకోవాలని, అధిక రక్తపోటు ఉన్నవారు మధ్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలని సూచించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు రక్తంలో చక్కెర స్థాయిలు, శరీర బరువు అదుపులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గని డివైజియం ఎస్. సంతోష్ కుమార్, సేఫ్టీ ఆఫీసర్ మహేందర్, ఫిట్ కార్యదర్శి రెక్కల గోపాల్, ఫిట్ ఇంజనీర్ వై. ప్రేమ్ కుమార్, అండర్ మేనేజర్ కామేశ్వర రావు, ఇంజనీర్ సాయి శ్రవణ్, వెంటిలేషన్ ఆఫీసర్ అరుణ్ కుమార్, సూపర్ వైజర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## న-సీఐ శ్రీనివాస్

**వాంకిడి,ప్రభాతవార్త :**



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి వాంకిడి మండల పరిధిలోని సోనాపూర్ గ్రామంలో మూఢ నమ్మకాలు, సామాజిక రుగ్మత నిర్మూళన, సోషల్ మీడియా ద్వారా మోసాలు, రోడ్డు ప్రమాదాలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు, తదితర అంశాలపై పోలీస్ కళాకారుల ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా వాంకిడి సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్‌లు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణఖు ప్రజలు పోలీసులకు సహకరించాలని అన్నారు. సైబర్ నేరాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. నేరాల అదుపునకు గ్రామల్లో చౌరస్తా వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానంగా పని చేసునందని అన్నారు. బాల్య వివాహాలు, మూఢనమ్మకాల నిర్మూళనకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలన్నారు. సమాజంలో చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు, ఆన్‌లైన్ మోసాలపై కళాజాత బృందం తమ ప్రదర్శన ఆటతో పాటతో పాటలు, నాటకం రూపంలో సోనాపూర్ గ్రామ ప్రజలకు కళ్లకు కట్టినట్లు చూపించి అవగాహ కల్పించారు. మహిళ రక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏస్ఐ పోశెట్టి, గ్రామ సర్పంచ్, గ్రామ పటేల్, గ్రామస్థులు, పోలీసు కళాజాత బృందం, తదితరులు పాల్గొన్నారు.

# కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# డీజేలకు ఎలాంటి అనుమతి లేదు

**వాంకిడి,ప్రభాతవార్త :**

వాంకిడి మండలంలో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని వాంకిడి ఎస్ఐ సాగర్ అన్నారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియెట్, 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో డీజే సౌండ్ వలన పిల్లలు రాత్రి వేళల్లో చదువుకోవడానికి ఇబ్బందులకు గురవుతున్నారని కావున డీజేలకు అనుమతి లేదని అన్నారు. విద్యార్థుల పరీక్షలు అయ్యే వరకు ఎలాంటి అనుమతి లేకుండా డీజేలు పెడితే డీజే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకొని డీజేను సీజ్ చేస్తామన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

**కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :**



పొట్టి శ్రీరాములు 122వ జయంతిని పురస్కరించుకుని కాగజ్‌నగర్ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గరిపెల్లి గోపాల్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిలువేరు సత్యనారాయణ, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, పాలెపు మురళీధర్, గణపురం ప్రకాష్‌లు స్థానిక పొట్టి శ్రీరాములు చౌరస్తాలో గల విగ్రహానికి పూజలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో పొట్టి శ్రీరాములు చేసిన పోరాటాలను స్మరిస్తూ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కొలిపాక కృష్ణమూర్తి, మైలారపు మురళీ, పుల్లూరు మధుకర్, తోట వినోద్‌కుమార్,కొలిపాక సురేందర్, చెలిమెల శ్రీకాంత్, బి. రాజేంద్ర ప్రసాద్,కంభంపాటి సంతోష్, పైడి పురుషోత్తం, కేశెట్టి శంకరయ్య, పైడి శ్రీనివాస్, కొలిపాక మధుకర్,కొలిపాక వెంకన్న, భోగ అనిల్, తూడూరు ప్రకాష్, బీరవెల్లి వినోద్, పుల్లూరి సంతోష్, కంభంపాటి వేణు, చిలువేరు సుధాకర్, బోనగిరి సందీప్, జక్కు సురేష్, తూడురు విజయ్‌కుమార్, బండ ముక్తేశ్వర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో హమాలీల నిరసన

**బెజ్జూర్,ప్రభాతవార్త :**



బెజ్జూర్ మండల కేంద్రంలోని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద హమాలీ కార్మికులు విధులను బహిష్కరించి నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్‌లో బుధవారం హమాలీ కార్మికునిపై కాంట్రాక్టర్ చేయి చేసుకోవడం చాలా దారుణమైన విషయమని ఇట్టి విషయాన్ని ఖండిస్తున్నట్లు హమాలీ సంఘం అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ తెలిపారు. అధికారులు ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఇందుకు పాల్పడిన వ్యక్తిపై తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో మండలంలోని హమాలీ కార్మికులు సతీష్, మారుతి, రమేష్,గొంతు, శంకర్ పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని ఐకేపి వీఓఏల సమ్మె

**కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త :**



ఐకేపి వీఓఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16,17,18వ తేదీల్లో జరిగే సమ్మెలో భాగంగా గురువారం కాగజ్‌నగర్ మండలంలోని ఐకేపి కార్యాలయంలో తెలంగాణ ఐకేపి వీఓఏ ఉద్యోగుల సంఘం (సీఐటియూ) ఆధ్వర్యంలో ఏపీఎం ముక్తేశ్వర్‌కు మండలంలోని ఐకేపి వీఓఏలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటియూ జిల్లా ఉపాధ్యాక్షుడు ముంజం ఆనంద్‌కుమార్, ఐకేపి విఓఏ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి సిరిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఐకేపి వీఓఏల సమస్యలను పరిష్కరించాలని అనేక సందర్భాల్లో సంబంధిత అధికారులకు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు పరిష్కరించకపోవడం బాధాకరమని అన్నారు. వీఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతం రూ. 26 వేలు ఇవ్వాలని, రూ. 10లక్షల సాధారణ భీమా ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని, ఆన్‌లైన్ పనులు రద్దుచేయాలని, మహిళా సంఘాలకు బ్యాంక్ వీఎల్ఆర్, శ్రీనిధి, వీఎల్ఆర్, డబ్బులు ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈనెల 18వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను వీఓఏలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు జాడి ధన్‌రాజ్, ముతినేని అంకయ్య, ఐకేపి వీఓఏలు, వడాయి పురుషోత్తం, పత్రయ్య, పొన్న గీత, వనిత, సర్దార్, కళ్యాణి, జాడి రాంచెందర్, మండలంలోని వీఓఏలు పాల్గొన్నారు.

# సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేత

**కెరమెరి, ప్రభాతవార్త :**



కెరమెరి మండల కేంద్రంలోని రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈనెల 16,17,18 తేదీలలో జరిగే సమ్మెలో భాగంగా గురువారం మండల సమాఖ్య కార్యాలయంలో ఐకేపి ఏపీఎం జగదీశ్వర్‌కు వీఓఏలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుడికెల ఆనంద్‌రావు మాట్లాడుతూ వీఓఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గర్తించి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, అర్హులైన వీఓఏలను సీసీలుగా ప్రమోషన్‌లు కల్పించాలని, గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతీ నెల వీఓఏల వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ నెల 18వ తేదీన జరిగే సమ్మెలో మండలంలోని వీఓఏలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకేపి వీఓఏలు సుజాత, లక్ష్మి, ధర్మారావు, రఘునాథ్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత-2023 అవార్డులకు ధరకాఖాస్తుల ఆహ్వానం

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**

మహిళా దినోత్సవం సందర్బంగా పరిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణంలో ప్రతిభ చూపిన మహిళల నుండి ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత-2023 అవార్డులకు ధరకాఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు కాగజ్‌నగర్ మున్సిల్ కమీషనర్ అంజయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యక్తిగత, స్వయం సహాయక,చిన్న తరహా,చెత్త సేకరణ, చెత్తతో కళాకృతుల తయారీ, తడి చెత్త వినియోగం వంటి విభాగల కింద కృషిచేస్తున్న మగువలు దీనికి అర్హులని అన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 22లోపు పురపాలక సంఘం కాగజ్‌నగర్ నందు దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. ఎంపికైన వారికి జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో అవార్డులను అందజేస్తామన్నారు.

# వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలి

**ముధోల్, ప్రభాతవార్త :**



వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు విధిగా పాటించాలని ముధోల్ ఎస్సై తిరుపతి అన్నారు. గురువారం ముధోల్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో భైంసా-బాసర రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా వాహనదారుల పత్రాలను పరిశీలించి సరైన పత్రాలులేనివారికి జరిమానా విధించారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపవద్దని పేర్కొన్నారు. సరైన పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. పెండింగ్ చలాన్లను చెల్లించాలని తెలిపారు. అతివేగమే ప్రమాదాలకు కారణమని పేర్కొన్నారు. వాహనాల తనిఖీల్లో ఏఎస్సై సుదర్శన్ బౌద్ధ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుల్లో రాణించాలి

**కోదాడ రూరల్, మార్చి 16 ప్రభాతవార్త**

విదా ్యర్థులు చదువుల్లో రాణించి తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలని ఎంపిపి చింతా కవితా రాధారెడ్డి పేరొ ్కన్నారు. గురువారం పట్టణంలో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు పరీక్షా కేంద్రం వద్ద ఆశీస్సులు అందజేసి మాట్లాడారు. పరీక్షలంటే భయాన్ని, ఒత్తిళ్లను వీడి ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచించారు. మానసిక ప్రశాంతతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు.

# ఇచ్చిన హామీ నెరవేర్చిన సోయం

**- పలువురు ఆదివాసీ, నాయకులు, ప్రజలు హర్షం**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

అమరవీరుల స్తూపం (రగల్ జెండా) వద్ద ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు ఆదేశాల మేరకు గురువారం రగల్ జెండా చైర్మన్ తొడసం నాగోరావ్, స్థానిక జడ్పీటీసీ అర్క పుష్పలత, సర్పంచ్ కొరెంగ గాంధారి సుంకట్ రావ్, ఎంపీటీసీలు, ఆదివాసీ నాయకులతో కలిసి షెడ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. గత ఏప్రిల్ 20న అమరవీరుల సంస్మరణ బహిరంగ సభలో ఎంపీ సోయం బాపురావ్ ఐదు లక్షల షెడ్ నిర్మాణం హామీ ఇవ్వడంతో తన ఎంపీ ఫండ్ నుంచి ఐదు లక్షలు నిధులు మంజూరు చేసి తన హామీని నెరవేర్చిన ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావును పలువురు ఆదివాసీ నాయకులు, ప్రజలు ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సిడాం భీంరావు, వైస్ ఎంపీపీ గోపాల్ సింగ్, ఎంపీటీసీ మాడావి భీంరావు, మాజీ సర్పంచ్, మెస్రం నాగ్‌నాథ్, అర్క కమ్ము, మరప రాజు గెడం భారత్, వివిధ గ్రామపటేళ్లు పాల్గొన్నారు.



## ఉత్సవాల కోసం రూ.25వేలు విరాళం అందజేత

తాంసి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ప్రతి యేటా ఘనంగా నిర్వహించే సాయిబాబా ఆలయ వార్షికోత్సవం ఈనెల 18,19 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నారు. కాగా వార్షికోత్సవ జాతర ఉత్సవాల కోసం బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ రూ.25,000 విరాళాన్ని గురువారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు ఆలయానికి వచ్చిన సాకటి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు సంతోష్‌రెడ్డి, ప్రవీన్‌రెడ్డి, బీసీ యువజన విభాగం అధ్యక్షుడు రాఘవేంద్ర, దారవేణి న్యాయవాది ఉమేశ్ డోలే ఆలయ కమిటీ సభ్యులు అనిల్, రాకేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు ఘన సన్మానం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామంలో గల ప్రైమరి స్కూల్‌లో నేషనల్ అచీవ్మెంట్ సర్వీస్ ఎగ్జామ్ తలమడుగు తహసీల్దార్ వనజారెడ్డి పర్యవేక్షణలో గురువారం నిర్వహించారు. అనంతరం నూతనంగా మండలానికి తహసీల్దార్‌గా వనజారెడ్డి బాధ్యతలు తీసుకున్న తర్వాత సుంకిడి గ్రామానికి మొదటి సారిగా రావడంతో స్థానిక సర్పంచ్ గెల్ల మహేందర్ యాదవ్, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్‌లు సన్మానించారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం రేణుక, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, స్కూల్ టీచర్స్ వీఓఏ సుజాత పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా జరుపుకోవాలి

*దంతాలపల్లి,మార్చి16,ప్రభాతవార్త*

భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరు కులమతాలకు అతీతంగా పండుగను జరుపుకోవాలని సొసైటిబ్యాంక్ చైర్మన్ సంపెట రాముగౌడ్ అన్నారు. గురువారం మండలంలోని దాట్ల గ్రామంలో ఈ నెల 19న దళితుల కులదేవత అయిన సవార్‌లచ్చుమ్మ పండుగ వేడుకలకు ఆర్థికసహాయం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలుచేస్తున్న దళితబంధు పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భక్తిశ్రద్ధలతో ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

జైనథ్, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ప్రజలతో మమేకమై ముందుకు పోతుందని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సేవలు అందించే కార్యక్రమంలో నిరంతర ప్రక్రియ కొనసాగుతూ ఉండడం జరుగుతుందని, గత ప్రభుత్వాలతో సాధ్యం కాలేదని ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ అన్నారు. ఇందులో భాగంగానే జైనథ్ మండలానికి చెందిన లక్ష రూపాయల విలువ గల నాలుగు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హతగల లబ్దిదారులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి పెద్ద పీట వేయడమే కాకుండా అనారోగ్యంతో మెరుగైన చికిత్స కోసం రోగి కుటుంబం అప్పుల పాలు కాకుండా ఆర్థిక సాయాన్ని అందిస్తుందన్నారు. ఆరోగ్య శ్రీ పరిధిలో రాని వైద్యానికి సైతం రాష్ట్ర ప్రభుత్వం రోగి కుటుంబానికి సహాయాన్ని అందజేస్తూ మెరుగైన వైద్యం అందేలా రాష్ట్ర ప్రభుత్వం వెసలు బాటు కల్పించడమే కాకుండా ప్రజాసంక్షేమంతో పాటు వారి ఆరోగ్య పరిరక్షణకు అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రజల నుంచి మరింత ఆదరణ పొందడమే కాకుండా పచ్చదనం పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం కల్పిస్తూ ప్రజా సంక్షేమానికి దోహదపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల ఎంపీపీ మారిశెట్టి గోవర్ధన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ సరసం లింగారెడ్డి, దేశెట్టి జనార్ధన్ పాల్గొన్నారు.

## మండలంలోని దాబాల్లో తనిఖీలు

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని దాబాలలోని ఫారెస్ట్ అధికారి, ఎఫ్ఆర్ఓ గణేష్ తనిఖీలు నిర్వహించారు. అంతే కాకుండా దాబా ఓనర్‌లను కలిసి పర్మిట్ ఉన్న గుట్కా మాత్రమే వాడాలని వివరించారు. ఒక వేళ పర్మిషన్ లేని గుట్కా వాడితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ గణేష్, ఎఫ్ఎస్ఓ ధన్‌సింగ్, ఎఫ్‌బీఓ భీమ్ జి నాయక్, ఎఫ్‌బీఓ సంధ్య, ఎఫ్‌బీఓ రేవతి పాల్గొన్నారు.

**ఆదిలాబాద్ వార్త**

**మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్**

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కొట్టం దగ్ధం

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కొట్టం దగ్ధమైన ఘనట గురువారం మండలంలోని హీరాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మారుతిగూడ గ్రామంలో జరిగింది. రైతు మోతిరామ్, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం మధ్యాహ్నం వ్యవసాయ చేనులో గల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌త ఏర్పడడంతో మంటలు చెలరేగి సమీపంలో వ్యవసాయ చేనులో ఉన్న కొట్టం పూర్తిగా దగ్ధమైంది. కొట్టలో నిల్వ ఉంచిన ఐదు క్వింటాల్ కందులు, రెండు క్వింటాళ్ల జొన్నలతో పాటు వ్యవసాయ సామాగ్రి, పైప్‌లు, స్ప్రే పంపులు పూర్తి మంటల్లో దగ్ధమయ్యాయని రైతు మోతిరాం తెలిపారు. రూ.1లక్ష 45వేల ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. రెవెన్యూ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు జరిగిన ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి పరిహారం అదేవిధంగా కృషి చేయాలని కోరారు.

## పంటలను పరిశీలించిన అధికారులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని బరంపూర్ రైతు వేదికలో గురువారం జిల్లా వ్యవసాయాధికారి డి పుల్లయ్య వివిధ పంటలపై రైతులకు సూచనలు, శనగ పంట కొనుగోలు గురించి వివరించారు. అలాగే బరంపూర్, పల్లి శివారులో గల మొక్కజొన్న నువ్వులు, వేరుశనగ , ఇతర పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులకు తగు సూచనలు అందించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మహేందర్, ఏఈఓ రమేశ్, శ్రావ్యా రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ శాస్త్రి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల శ్రద్ధగా వహించాలి

*తొర్రూరు రూరల్,మార్చి 16, ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంతాలకు చెందిన గర్భిణీ,బాలింత,ఇతర మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో ఉండాలని సర్పంచ్ మోత్కూరి రవీంద్రా చారి, ఐసిడిఎస్ ఏసిడి పిఓ ఇందిరమ్మ కోరారు. గురువారం మండలంలోని గుర్తూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి మహిళ, చిన్నపిల్లలు, అన్నివర్గాల ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే పండ్లు, కొడిగుడ్లు,పప్పుదినుసులు పోషకాహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం వెయింగ్‌మిషన్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గౌసియా, ఎంపిటిసి మాధవిరమేష్‌గౌడ్, పంచాయతీకర్యాదర్శి నరేష్, చైల్డ్‌వెల్ఫేర్ ప్రతినిధి వెంకటేశ్, అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి, మల్లికాంబ తదితరులు పాల్గొన్నారు.

# తెగుళ్ల బారిన వరి పైర్లు

నడిగూడెం, మార్చి 16 ప్రభాతవార్త

యాసంగిలో సాగు చేసిన వరి పంట చేతికొచ్చే సమయం ఆసన్నమైంది. వరి పైర్లు ఈనే దశలో ఉన్నాయి. ఈ యాసంగిలో అదునులోనే వరి సాగు చేశారు. ముందుగా వ్యవసాయ బోర్లు, బావుల కింద సాగు చేయగా అనంతరం ఎడమ కాలువ కింద వరి నాట్లు వేశారు. అప్పటి నుండి ఏదో ఒక ప్రతిబంధకాన్ని ఎదుర్కొంటూ రైతులు అధిగమిస్తూ వచ్చారు. విద్యుత్ కోత, వారబంధి, తెగుళ్లు తదితర సమస్యలను ఒక్కొక్కటిగా అధిగమిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో వరి పైర్లకు ఒక వైపు అగ్గి తెగులు, మరో వైపు సుడిదోమ తీరని శాపంగా పరిణమించాయి. దీంతో రైతులు అయోమయంలో పడ్డారు. ఇప్పటికే నాలుగు పర్యాయాలు సుడిదోమ నివారణకు వివిధ రకాల మందులను పిచికారీ చేశారు. అయినప్పటికీ తెగుళ్ల అదుపులోకి రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. పొట్ట దశలో ఉన్న వరి పైర్లకు అగ్గి తెగులు, సుడిదోమ నష్టాన్ని కలిగిస్తున్నాయి. పెట్టుబడి పెరుగుతుందే తప్ప తెగుళ్ల మాత్రం అదుపులోకి రావడం లేదని రైతులు వాపోతున్నారు. వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటిస్తూ తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకు ఒటున్నారు. వాతావరణంలో మార్పు ఫలితంగా అగ్గి తెగులు సోకగా ఉబ్బ కారణంగా సుడిదోమ తెగులు సోకిందని రైతులు పేర్కొంటున్నారు. మద్యాహ్నం వేళల్లో ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు ఉక్కపోత తీవ్రంగా ఉండడంతో వరి పైర్లకు సుడిదోమ వ్యాపిస్తుంది. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్ర పర్యటన నిర్వహించి రైతులకు సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఇప్పటికే ఎకరానికి రూ. 20 వేల వరకు పెట్టుబడి పెట్టినట్లు రైతులు పేర్కొంటున్నారు. తెగుళ్ల నివారణకే ఎక్కువ ఖర్చు అయినట్లు రైతులు అంటున్నారు. ఈ యాసంగిలో అదునులో వరి నాట్లు వేసిన రైతులు ఆశించిన దిగుబడి పొందవచ్చునుకున్నారు. ఎకరానికి 40 బస్తాలు ధాన్యం దిగుబడి వస్తుందనుకున్నారు. తెగుళ్ల కారణంగా దిగుబడి తగ్గి పెట్టిన పెట్టుబడి కూడా పూడుతుందా అనే సందేహం రైతుల నుండి వ్యక్తమవుతుంది. మరో నెల రోజుల్లో వరి కోతలు ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో అగ్గి తెగులు, సుడిదోమ తీవ్ర నష్టాన్ని కలిగించనున్నాయి. వానాకాలంలో వర్షాలు పడగా వరి పైర్లకు యూరియా తక్కువ మోతాదులో చల్లారు. సహజంగా పైర్ల ఎదుగుదలకు రైతులు యూరియాను చల్లుతారు. వర్షాలు కు ్బరవడంతో ఎక్కువ మొత్తంలో యూరియా చల్లాల్సి న అవసరం లేకుండా పోయింది. యాసంగిలో మాత్రం వర్షాలు ఉండని కారణంగా వరి పైర్ల ఎదుగుదలకు ఎక్కువ మోతాదులో యూరియా చల్లారు. ఒక్కొక్క ఎకరానికి మూడు బస్తాల వరకు యూరియా చల్లినట్లు రైతులు పేర్కొంటున్నారు. యూరియా ఎక్కువ చల్లిన కారణంగా సుడిదోమ వ్యాపిస్తుందని రైతులు పేర్కొంటున్నారు. తీవ్ర ఉక్కపోత ఒక కారణం కాగా వరి పైర్ల ఎదుగుదలకు ఎక్కువ యూరియా చల్లడం సుడిదోమ సోకడానికి మరో కారణంగా రైతులు పేర్కొంటున్నారు. ఈ యాసంగిలో పెట్టుబడి తగ్గుతుందని రైతులు ఆశించగా తెగుళ్ల కారణంగా నిరాశే ఎదురైంది. మరో నెల రోజుల్లో వరి కోతలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అకాల వర్షాలు, ఈదురుగాలులు వస్తే పరిస్థితి ఏమిటోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండు రోజులుగా వాతావరణంలో కూడా మార్పులు సంభవిస్తున్నాయి. ఉదయం వేళల్లో మంచు కురుస్తుంది. అకాల వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అధికారులు సూచించారు. అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కూడా కురిశాయి. పలుచోట ్ల పిడుగులు కూడా పడ్డాయి. నష్టం వాటిల్లింది. తెగుళ్ల అదుపులోకి రాకపోతే పంట దిగుబడి తగ్గడం ఖాయమంటున్నారు. మేలు రకం విత్తనాలను కొనుగోలు చేసి అదునులో వరి నాట్లు వేసినప్పటికీ పరిస్థితులు అనుకూలించకపోవడంతో నష్టపోక తప్పదంటున్నారు. వరి పంట నెల రోజుల్లో చేతికి రానున్నందున ఐకెపి కేంద్రాలను సకాలంలో ప్రారంభించి గిట్టుబాటు ధర కల్పించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## పొట్టి శ్రీరాములు త్యాగం ఆదర్శనీయం

కోదాడ రూరల్, మార్చి 16 ప్రభాతవార్త




ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు పేర్కొన్నారు. గురువారం వాసవి క్లబ్, వాసవి యూత్ క్లబ్‌ల ఆధ ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత ఎంపిపి కార్యాలయం, ప్రధాన రహదారిపై గల పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహనీయుడు పొట్టి శ్రీరాములు అని, వారి సేవలను కొనియాడారు

## మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీదుగా పలు చెక్కుల పంపిణీ

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో తునికాకు లబ్దిదారులకు 10,87,49,364 రూపాయల తనికాకు సేకరణ బోనస్ చెక్కుల పంపిణీ మండలంలోని 29 మంది లబ్దిదరులకు 29,03,27,000 రూపాయల విలువగల కళ్యాణలక్ష్మీ చెక్కులను మహిళా సంఘాలకు వడ్డీలేని రుణమాఫీ 2,63,27000 రూపాయల విలువగల చెక్కును మహిళా సంఘాలకు అందించిన తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, దేవాదాయ, న్యాయ శాఖ మంత్రివర్యులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, బెల్లంపల్లి శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెడ్పీ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మీ, జిల్లా జెడ్పి వైస్ చైర్మన్ సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ప్రవీణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోనగిరి నిరంజన్ గుప్తా, బెల్లంపల్లి మున్సి పల్ చైర్మన్ శ్వేత-శ్రీధర్, వైస్ చైర్మన్ సుదర్శన్, జెడ్పిటీసిలు, ఎంపీపీ, కౌన్సి లర్లు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, సంభంధిత అధికారులు, నాయకులు, సోషల్ మీడియా వారియర్స్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వారి కోసం పోరాడిన మహా పురుషుడు

మునగాల, మార్చి 16 ప్రభాతవార్త



మండల ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్‌ల ఆధ్వర్యంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు 122వ జయ ంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక రచ్చబండ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వృద్దులు, రోగులు, వికలాంగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల పితామహుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ వంగవేటి వెంకటగురుమూర్తి, వాసవి క ్లబ్ మండల అధ్యక్షుడు కాపర్తి మణికంఠకుమార్, ఆర్యవైశ్య పెద్దలు కందిబండ సత్యనారాయణ, అర్వపల్లి శంకర్, పివిడి ప్రసాద్, వాసా శ్రీనివాస్, చిల్లంచర్ల శ్రీనివాస్, ప్రభాకర్, కందిబండ మంగేష్, నల్లపాటి నాగరాజు, గన్నవరపు వెంకన్న, చక్క కిషోర్, అర్వపల్లి రామారావు, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, దేవరం శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ అధ్యక్ష, ఉపాధ్యక్షుల నియామకం

నడిగూడెం, మార్చి 16 ప్రభాతవార్త

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు నడిగూడెం మండల కార్యవర్గాన్ని గురువారం నియమకం చేసినట్లు నియోజకవర్గ అధ్యక్షులు కందుకూరి ఉపేందర్ తెలిపారు. మండల బిఎస్పీ అధ్యక్షుడిగా నేలమర్రి శ్యామ్, ఉపాధ్యక్షులుగా జి. మంజులను నియమించినట్లు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామన్నారు. రాష్ట్రంలో బిఎస్పీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వారి నియామకం పట్ల పలువురు పార్టీ నాయకులు హర్షం ప్రకటించారు.

## మన ఊరు మనబడి లక్ష్యాలను పూర్తిచేయాలి

### - జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపడుతున్న నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆదేశించారు. గురువారం రోజు మన ఊరు మనబడి కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల పనుల పురోగతి లక్ష్యాన్ని నిర్దేశిస్తూ ఆమేరకు పనులను వేగవంతం చేయాలని నిర్దేశించిన లక్ష్యాలను అన్ని హంగులతో, పేయింటిర్ తదితర 12 రకాల పనులలో ఏది పెండింగ్‌లో లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. టెండర్ పూర్తయిన వాటి పనులు త్వరితగతిన చేపట్టాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలలో ఎక్కడకూడా రాజీ పడొద్దన్నారు. మన ఊరు మనబడి, ఉపాధిహామీ పథకం కింద 229 పాఠశాల లక్ష్యం కాగా సుమారు 40 కోట్ల ఖర్చులతో వివిధ పనులు, ప్రహారీగోడ , కిచెన్‌షెడ్స్, మూత్రశాలల నిర్మాణం పనులు 56 పాఠశాల్లో ముగింపు దశలో ఉన్నాయని అన్నారు. పనులు వేగవంతం చేయడానికి వేసవికాలం మంచి సమయమని, జూలై దాటితే వర్షాలు పడి పనులకు ఆటంకం కలుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీంధర్, పంచాయతీ ఈఈ శంకరయ్య, ఆర్అండ్‌బి అశోక్, డిఈ తుకారామ్, వివిధ ఏజెన్సీల డిప్యూటీ ఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## గోండ్రియాలలో హాత్ సే హాత్ జోడో యాత్ర

అనంతగిరి, మార్చి 16 ప్రభాతవార్త



మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో గురువారం టిపిసిసి నల్లగొ ండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి రాహుల్‌గాంధీ సందేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కొండపల్లి వాసు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్‌రెడ్డి, నాయకులు బాబూరావు, వెంకటప్పయ్య, శేషయ్య, రమేష్, కాశీ, రామకోటయ్య, రాజు, వేణు, వీరయ్య, మీరా, హట్యానాయక్, రామారావు, వెంకటప్పయ్య, వెంకటమ్మ, మరియమ్మ, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

### పార్టీ గెలుపుకు కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలి

అనంతగిరి, మార్చి 16 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కార్యకర్తలంతా సైనికుల్లా కృషి చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మర్రి సంతోష్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెడుతున్న పథకాలు, నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడం, రాబోవు ఎన్నికల దృష్ట్యా అనుసరించాల్సి న వ్యూహాలతో పాటు అనేక అంశాలను చర్చించినట్లు తెలిపారు. కోదాడలో మళ్లీ టిఆర్ఎస్ జెండా ఎగురవేయడంతో పాటు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించే దిశగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. నేడు జరిగే సభను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, సురగాని చంద్రశేఖర్, షేక్ సుభాని, నాయకులు, కార ్యకర్తలు పాల్గొన్నారు.

# టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### -ఆదివాసీ సేన మండల అధ్యక్షుడు మెస్రం సుదర్శన్

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆదివాసీ సేన మండల అధ్యక్షుడు మెస్రం సుదర్శన్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని దుర్వా గూడ గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. 30లక్షల మంది తెలంగాణ యువత భవిష్యత్‌ను తెలంగాణ రాష్ట్ర సర్కార్ అంధకారంలో నెట్టిసిందని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తి బాధ్యత వహిస్తూ



తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో దొరల పాలన కొనసాగుతుందన్నారు. రాత్రి, పగలు ఎంతో కష్టపడి చదివి పరీక్షలు రాసిన విద్యార్థుల జీవితాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆగం చేసిందని, ఈ లీకేజీలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిపై కేసు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ సేన రాష్ట్ర నాయకులు జంగు పటేల్, జిల్లా కమిటీ సభ్యులు గోవింద్, మల్కు కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

బోథ్, ప్రభాతవార్త:

ఇచ్చోడ మండల కేంద్రంలో మూడు ఇంటర్ పరీక్ష కేంద్రాలలో టీటీడబ్ల్యూఆర్ఎస్ యూఆర్‌జేసీ బాయ్స్‌లో 395 మంది విద్యార్థులకు గానూ 376 మంది పరీక్షా రాశారని, 19 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని సి.ఎస్ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇచ్చోడ పరీక్షా కేంద్రంలో 431 మంది విద్యార్థుల్లో 412 మంది పరీక్ష రాయగా, 19 మంది గైర్హాజరయ్యారని సీఎస్ సత్యనారాయణ తెలిపారు. అలాగే టీటీడబ్ల్యూఆర్ఎస్ యూఆర్‌జేసీ గర్ల్స్‌లో 512 మంది విద్యార్థులకు గాను 380 మంది పరీక్ష రాయగా 132 మంది గైర్హాజరయ్యారని సీఎస్ లక్ష్మీకాంతరావు తెలిపారు.

## మైనార్టీలకు ఉచిత శిక్షణకు
# దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడి సర్కిల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగాలైన గ్రూప్-2, గ్రూప్-3 పోటీ పరీక్షలకు అర్హులైన నిరుద్యోగులకు 60 రోజుల పాటు ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానించడం జరిగింది. అర్హులైన ఆసక్తిగల మైనార్టీలైన ముసీనంలు, క్రిష్టియన్లు, సిక్కులు, బుద్ధులు, జైనులు, పార్శీల నుండి దరఖాస్తులను మార్చి 25వ లోపు జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ కార్యాయలంలో సమర్పించగరని జిల్లా అల్ప సంఖ్యాక సంక్షేమ అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 8500723745 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

### దళిత బంధు పథకం ద్వారా
# దళిత, అభ్యున్నతికి కృషి

### -జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త




దళితతుల అభ్యున్నతి కొరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దళితబంధు పథకం ప్రవేశపెట్టి ఆర్థిక చేయూత అందించడం ద్వారా దళిత కుటుంబాల ఎదుగుదలకు కృషి చేస్తుందని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎస్.సి కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్ కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో తెలంగాణ దళిత బంధు యాప్ నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 3 అసెంబ్లీ నియోజకవర్గాలలోని 300 దళిత కుటుంబాలతో పాటు ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండల పరిధిలోని 13 దళిత కుటుంబాలకు అందించిన దళిత బంధు యూనిట్లు పంపిణీ భాగంగా లబ్దిదారులు, వారికి మంజూరు చేసిన యూనిట్ల సంబంధిత పూర్తి సమాచారాన్ని తెలంగాణ దళిత బంధు యాప్‌లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టమైన వివరాలతో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జాతీయ పరిశీలకులు

బోథ్, ప్రభాతవార్త:

జాతీయ పిల్లల సామర్థ్య నిర్వహణ పరీక్షా (న్యాస్ 2022-23) కేంద్రాలను జాతీయ పరిశీలకులు సందర్శించారు. మూడో తరగతి, ఐదో తరగతులకు గురువారం జిల్లా వ్యాప్తంగా నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా ఇచ్చోడ మండలంలో ఎంపీపీ ఎస్ స్లాంనగర్, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల గర్ల్స్ ఇచ్చోడ, ఎక్సలెంట్ స్కూల్ ఇచ్చోడ, ఎస్ఆర్ స్కూల్ ఇచ్చోడ కేంద్రాలను కేంద్ర పరిశీలకులు సుభాష్ గుప్త సందర్శించారు. ఆయన వెంట జిల్లా సెక్టోరల్ అధికారి నారాయణ, ఎంఈఓ ఉదయ్‌రావ్, వివిధ పరీక్షా కేంద్రాల పరిశీలకులు మోహన్, ఎంఆర్ఓ రాంప్రసాద్ ఎంపీడీఓ, ఏవో కైలాస్, ఎంపీఓ రమేశ్ ఉన్నారు.

## సజావుగా ఇంటర్మీడియెట్ పరీక్షలు

### జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం

ఆసిఫాబాద్,ప్రభాతవార్త :



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభమైన ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రశాంత వాతావరణలో సజావుగా సాగుతున్నాయని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ పాటశాల, రెబ్బెన మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియెట్ పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో 20 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 9933 మంది విద్యార్థిని విద్యార్థులు పూర్తిస్తాయిలో హాజరు కావడానికి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, పరీక్షలు సజావుగా జరిగేందుకు పూర్తిస్థాయి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ముధోల్, ప్రభాతవార్త :



తానూర్ మండలంలోని ఝరి(బి) గ్రామంలో పలు అభివృద్ధి పనులను ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ప్రారంభించారు. సుమారు 2 లక్షల రూపాయలతో అన్నాబావుసాఠే కమ్యూనిటి హాల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అలాగే 2 లక్షల రూపాయలతో గ్రామంలోని మసీదు ప్రహారీగోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. డాక్టర్‌బిఆర్ అంబేద్కర్ కమ్యూనిటి హాల్ అభివృద్ధి కోసం 2 లోల రూపాయల నిధులు మంజూరు అయినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ జడ్పి చైర్మెన్ సాగరబాయి రాజన్న, వైస్ ఎంపిపి చంద్రకాంత్, అన్నాబావుసాఠే ముధోల్ తాలూకా అధ్యక్షులు ఉత్తమ్ బాలేరావు, ఆత్మ చైర్మెన్ పోతారెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ నారాయణరావు పాటిల్, కో ఆప్షన్ సభ్యులు గోవింద్ పాటిల్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు తాడేవార్ విఠల్, మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ యాదవ్, ఎస్పై విక్రమ్, చంద్రశేఖర్, సర్పంచ్ మేకల రమ కాశీనాథ్, ఉప సర్పంచ్ చాంద్‌పాషా, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ముధోల్, ప్రభాతవార్త :



తానూర్ మండలంలోని బేల్‌తరోడా గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అందజేశారు. గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులు పీరాజీకి రూ.28 లక్షలు, సాయిప్రసాద్‌కు రూ.25 వేలు, భూమన్నకు రూ.18 వేల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పి వైస్ చైర్మెన్ సాగరబాయి, రాజన్న, వైస్ ఎంపిపి చంద్రకాంత్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ పోతారెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు విఠల్, ఎస్సై విక్రమ్, జాగృతి విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవిదాస్, నాయకులు బాలేరావు, మల్లేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ ఏర్పాట్ల మధ్య
# ఈవీఎం గోదాం

### జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు

ఆసిఫాబాద్,ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన ఈవీఎం గోదాముకు సంబంధించిన శాఖల సమన్వయంతో పూర్తిస్థాయిలో రక్షణ ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. గురువారం భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బ్యాలటింగ్, కంట్రోలింగ్ యూనిట్లను జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంతో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పంజాబ్



ఎన్నికల అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల 277 బ్యాలెటింగ్ యూనిట్లు, 276 కంట్రోలింగ్ యూనిట్లను పంజాబ్ రాష్ట్ర ఎన్నికల అధికారులకు అప్పగించడం జరిగిందని, ఈజీఎం గోదాంలోని బ్యాలటింగ్, కంట్రోలింగ్ యూనిట్లను స్కానింగ్ చేయడం జరిగిందని, ఆ దిశగా సంబంధిత అధికారులకు తగు జాగ్రత్తలు సూచించడం జరిగిందని తెలిపారు. పంజాబ్ రాష్ట్ర ఎన్నికల అధికారులకు అప్పగించిన యూనిట్లకు బందోబస్తు మధ్య తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రాజేశ్వర్, తహసీల్దార్ రామ్మోహన్, ఎన్నికల డీటిలు, రెవెన్యూ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీలకు ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.